తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 15 అక్టోబర్ 2024 | పేజీలు : 08



Follow :

## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మృతి..
# ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరున్
- ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొన్న ధీరుడు.. సాయిబాబా
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మృతికి.. పలు ప్రజా సంఘాల నివాళులు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిది, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** హక్కుల ఉద్యమకారుడు, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మరణం దేశంలోని ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరున్ పేర్కొన్నారు. జేఎన్ యూ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం నిమ్స్ లో చికిత్స పొందుతూ మరణించారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరున్, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డి.జి.నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం, కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకేంద్ర కమిటీ సభ్యులు మురళీధరున్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో ఉండి కూడా మానవ హక్కుల కోసం ప్రజా సమస్యలుకోసం పోరాటం చేశారన్నారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని నెపముతో, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయనను అక్రమంగా జైలలో నిర్బంధించి, దాదాపు పది సంవత్సరాలపాటు జైల్లో ఉంచారు అన్నారు. జైలులో ఆయన అనారోగ్యం పాలైనప్పటికీ, జైలు అధికారులు, ప్రభుత్వం మెడికల్ బెయిల్ కూడా ఇవ్వకుండా, చాలా నిర్దాక్షింగా వ్యవహరించారని అన్నారు.

పార్టీ రాష్ట్ర కార్య దర్శి వర్గసభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ..

ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల









## ముఖ్యమంత్రి నిర్ణయం మూసీ నదికి
# మరణశాసనం



- సుందరీకరణ ప్రాజెక్ట్ ఎలా సాధ్యం
- వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ అంతర్ధానం
- పదేళ్లు మాపై ఒత్తిడి తెచ్చిన రాడార్ స్టేషన్ నిర్మాణానికి అంగీకరించలేదు
- జనావాసాలు లేని ద్వీపాల్లో ఏర్పాటు చేయాల్సిన రాడార్ తెలంగాణలోనా?
- ఏ ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు
- రాడార్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి పోరాటం చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో
# పాల్గొన్న ఎంపి రఘునందన్ రావు

**ఎల్బీనగర్, అక్టోబర్ 14( జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని పద్మావతి కాలనీలో నిర్వహించిన బిజెపి పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన ఏర్పడుతుందని ఎల్బీనగర్ నియోజకవర్గంలో భాజపా కార్పొరేటర్ల కృషితో ఇప్పటికే 30,000 పైగా సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేస్తామన్నారు. వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి



## రోగుల సహాయకులకు
# ముజీబ్ అన్నదానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీయూస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్. యుమ్.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మేహిది నవాబుజంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 500 నిరుపేద రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డా.ముజీబ్ మాట్లాడుతూ దూర ప్రాంతాన్నించి వచ్చే రోగుల సహాయకులకు అన్నదానం చేయడం, దేవుడు ఇచ్చిన గొప్ప వరం. తాను బతికినంత కాలం ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్జీస్ యూని యన్, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్, కేంద్ర సంఘ సభ్యుడు బోలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు వైధిక్ శాస్త్ర, ఈ.ఎన్.టీ.రాజు, క్లాస్-4 సభ్యులు ఖాదర్ బిన్ హస్సన్, ముహమ్మద్ అతీక్, మిత్రులు జమాల్ భాయ్, ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి, ఏపీఆర్ఓ ముహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ చావుష్, ఆసుపత్రి సభ్యులు శివ కుమార్ పాల్గొన్నారు.

## ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



2

# మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మృతి..ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య సంతాపాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, తన ఐదవ ఏటనే పోలియో వ్యాధి కి గురై నిరుపేద కుటుంబంలో పుట్టినా, కష్టపడి చదువుకుని, ఉన్నత చదువులు చదివి, జెఎన్‌యు ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహించి, అనేక మంది విద్యార్థులను ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దారన్ని అన్ని అన్నారు. ఆయన మరణం సహజమైనది కాదని, ఇది ముమ్మాటికి కేంద్రప్రభుత్వ హత్యేనని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఎలాంటి తప్పు చేయకుండా కూడా ఆయనను అనవసరంగా, పది సంవత్సరాలు జైల్లో నిర్బంధించి, మానసికంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని మేధావులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, ఎన్.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, బి.నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

**ప్రజా సంఘాల నివాళి..**

ప్రొఫెసర్ సాయిబాబా మరణం పట్ల ప్రజాసంఘాల నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజజీవితంలో సాయిబాబా వికలాంగుడైనా ప్రభుత్వ



నిర్బంధాన్ని ఎదిరించి, రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి ఎప్పటికీ ఉంటుందని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయిబాబా భౌతిక కాయానికి మేడ్చల్ జిల్లా లోని వివిధ ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ ప్రజా సంస్కృతిక రాష్ట్ర బాధ్యులు జి.రాములు, మేడ్చల్ జిల్లా బాధ్యులు జి.యాదగిరిరావు, జెవివి, సైన్స్ గ్రూప్ సభ్యులు ఎం.శ్రీనివాస్, జెన్నీ, ఎ.కె దుర్గాచారి, జి.రామ్మోహన్ రావు, కె.సోమయ్యచారి, కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి రఘునందన్ రావు

పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్‌బి నగర్ కన్వీనర్ కొత్త రవీందర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, అధ్యక్షురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, నాయకులు గంగాని శ్రీను, యాదగిరి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**హైదరాబాద్, అక్టోబర్ 14 (జనంసాక్షి)** అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ, వారికి వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన రెడ్డితో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడు మొహమ్మద్ అర్షాదుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పవన్ కళ్యాణ్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

**ఫాక్స్‌కాన్ కంపెనీ పనులను పర్యవేక్షించిన సీఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ చీఫ్ విప్ ఎంఎల్‌సి మహేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక,ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా పాక్స్ కాన్ పురోగతిపై ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని అభ్యర్థన చేశారు. కాగా, 2023లో ఫాక్స్



కాన్ కంపెనీ తెలంగాణకు వచ్చింది.. కొంగరకలాన్‌లో 250 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ కంపెనీని ఏర్పాటు చేయాలని ఫాక్స్ కాన్ నిర్ణయించింది. దాదాపు లక్ష మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ఫాక్స్‌కాన్ సీఈవో యంగ్ లియు వెల్లడించారు.

## రాజేంద్రనగర్ ప్రజావాణిలో వినతులు

రాజేంద్రనగర్,అక్టోబర్14(జనంసాక్షి) :జిహెచ్ఎంసి సర్కిల్‌లో సోమవారం ప్రజావాణి సమస్యలపై రెండు వినతులను ఉప కమిషనర్ రవికుమార్ స్వీకరించారు. సమస్యలుగా గగన్ పహాడ్ లోని వీకర్ సెక్షన్, ఎస్సీ బస్తీల్లో గుంతల రోడ్ల తో ప్రమాదాలతో పాటు ప్రజలు రవాణాలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సూరెడ్డి వినయ్ రెడ్డి వినతి అందజేశారు. అలాగే మధుబన్ కాలనీలో కబ్జాలకు గురవుతున్న స్థలాన్ని కాపాడాలని స్థానికులు ఉప కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.



## టిఎస్‌పిఎస్సీ గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్ష

**అధికారులు సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**

**జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు..**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిది, (జనంసాక్షి) :** టిఎస్‌పిఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయి న్స్ రాత పరీక్షకు అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 27 వరకు టిఎస్‌పిఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు గాను సంబంధిత అధికారులు సమన్వయంతో పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులను అనుమతిస్తారని స్పష్టం చేశారు.



## భాదిత కుటుంబానీకి అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే కొప్పుల

**దోమ అక్టోబర్ 14(జనం సాక్షి)**

దోమ మండల కేంద్రంలోనీ హరిజనవాడ కు చెందిన బ్యాగారి పెంటయ్య గత వారం రోజుల కిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది. మరణించిన విషయం తెలుసుకొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి ఇంటికీ వెళ్లి భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోదైర్యన్ని కల్పించి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటయ్య, లాలయ్య,బ్యాగారి భీమయ్య, దప్పు శేఖర్,దప్పు రమేష్,పోతుల బాలరాజు, బ్యాగారి చెంద్రయ్య పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నిర్ణయం మూసీ నదికి మరణశాసనం

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (జనం సాక్షి):**

వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే ర్యాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపటమేమిటనీ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికి వేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు.

దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరిత హారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టటమేమిటనీ కేటీఆర్ ప్రశ్నించారు.గంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్ గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం...మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండం లో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానం లోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని “ఎకో సెన్సిటివ్ జోన్” గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.“సోర్స్ అఫ్ ద రివర్”పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట... 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు.

పర్యావరణ సమతుల్యతకు పెనుప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్ట్ ను విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.మూసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణ పై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణ పై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాల లేని చోట్ల ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# శరన్నవరాత్రోత్సవాలు ఏసీపీకు ఘన సన్మానం



**చంపాపేట్ (జనం సాక్షి):**
దసరా శరన్నవరాత్రో త్సవాల సందర్భంగా దుర్గామాత అమ్మవారి మండపం భక్తులు పూజలు కొనసాగుతాయని సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత దేవి అమ్మవారికి ముఖ్య అతిథులు హాజరైన ఏసీపీ మహమ్మద్ గౌస్ కు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ చాలావతో ఘనంగా సత్కరించారు.
ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీర్వాదంతో బతుకమ్మ తెలంగాణ రాష్ట్రం లోని సంస్కృతిక సాంప్రదాయ మహిళా మణులు వేషధారణలలో దాండియా ఆటల పాటల నృత్యాలతో అద్దం పట్టేలా తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విజయదశమి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అధ్యక్షులు సన్నీ ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ సంస్కృతిక హిందూ మతంలో అతిపెద్దైన దసరా పండుగ పరిగణించ బడుతుందని పేర్కొన్నారు. నవరాత్రుల తర్వాత వదో రోజు దసరా జరుపుకుంటామని ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని అమ్మవారికి కోరుకున్నట్లు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ సదన్ సీఐ ఎం సైదయ్య ఎస్సైలు ఏఎస్ఐలు సిబ్బంది
భాస్కర్ ముఖేష్ పరశు రాం వెంకట్ రెడ్డి, ముంతు, గణేష్, రవి, రాంచందర్, శశి, శశిధర్, కిరణ్, సోమేశ్, బంటి, సునీత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

- యూత్ అధ్యక్షునిగా మరాఠి వివేక్
- యూత్ అభివృద్ధికి,అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి
- యూత్ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాం



ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 14( జనం సాక్షి ) యాచారం మండలం నందివనపర్తి గ్రామం ఎస్సీ కాలనీలోని జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సీనియర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షునిగా మరాఠి వివేక్, ఉపాధ్యక్షుడు తెలగ మల్ల పృధ్వి, ప్రధాన కార్యదర్శి భూపతి గౌతమ్,సహాయ కార్యదర్శి : పెరుమాళ్ళ శ్రీకాంత్, మధుకర్,కోశాధికారి మరాటి అరుణ్,సాంస్కృ తిక కార్యదర్శి పంబాల శివాజీ,తెలగమల్ల కార్తీక్,గుండె మధు,ప్రచార కార్యదర్శి తెలగమల్ల ప్రశాంత్,భూపతి నందు, శ్రీశైలం,ఆటల కార్యదర్శి భూపతి జీవన్,మరాటి నవీన్,పంబాల శివలింగం
పెరుమాళ్ళ వంశీ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. యూత్ అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనాలకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే నాతో నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూత్ సీనియర్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యూత్ నిబంధన లకు కట్టుబడి పనిచేసి జై భీమ్ యూత్ కి మంచి పేరు తీసుకోస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు కాలే యాదయ్య, రాధా కృష్ణ, పంబల యాదయ్య,ఆంజనేయులు, బండి అలెగ్జాండర్,మరాఠీ గణేష్, కిరణ్,తెలగమల్ల నరేందర్,ప్రవీణ్, శేఖర్,భూపతి రామకృష్ణ, శ్రావణ్, కృష్ణ, శివ, భరత్,పెరుమాండ్ల విక్రమ్, శెట్టిమళ్ల శ్రీకాంత్, గుండె క్రాంతి కుమార్, ప్రశాంత్, పవన్, పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం



**రాజేంద్రనగర్,అక్టోబర్14(జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో పలు సమస్యలను పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పి. అవినాష్ ఆధ్వర్యంలో ఈసీ సభ్యులతో కలిసి కమిషనర్ ప్రదీప్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్, సాయిరాం నగర్, కెపిఆర్ కాలనీలలో సమస్యలుగా పార్కు అభివృద్ధి, పొంగిపొర్లుతున్న డ్రైనేజీ, చిద్రమైన రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టాలని, అలాగే పలు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు చెత్త డంపింగ్ ను తొలగించడం తదితర సమస్యలపై కమిషనర్ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ డిఇఇ తో అభివృద్ధి పనులు అంచనా వ్యయం వేయించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**కుల్కచర్ల, అక్టోబర్ 14 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం యాదగిరి(32) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న తన పదవ తరగతి(2007-8) బ్యాచ్ విద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.16 వేలు ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి సోమవారం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ..బ్రతికి ఉన్నప్పుడే కాదు మన నుండి దూరమై చనిపోయిన స్నేహితుని కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు రాజేందర్, సాయి, దోరేపల్లి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

రూ,12 వేలు ఆర్థిక సాయం అందజేసిన నాయకులు
తలకొండపల్లి సింగల్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి
శతాబ్ది ఫౌండేషన్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి అక్టోబర్14(జనంసాక్షి):
మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామంలో బోచుపల్లి తిక్క జంగయ్య ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,దగ్గుల బాల్ రెడ్డి,పోతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,పతేపురం యాదయ్య,తాజా మాజీ సర్పంచ్ తిరుపతయ్య, అంజి రెడ్డి, చింతలపల్లి సురేందర్ రెడ్డి,పలువురు ప్రజా ప్రతినిధులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి దహన సంస్కారాల నిమిత్తం తమ వంతు సహాయంగా రూ,12 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో దేవుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి

**అల్వాల్ అక్టోబర్ 14(జనం సాక్షి):** సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి పలు సమస్యలను వినిపించారు. వెంకటాపురం డివిజన్, రాజీవ్ వీకర్ సెక్షన్‌లో సిసి రోడ్డు పనులు పూర్తికాకపోవడం, కాలనీలో శానిటేషన్ సమస్యలు, వీధి విద్యుత్ దీపాలు 24 గంటలు వెలుగుతూ ఉండడం వంటి సమస్యలను వివరించారు. సెన్సార్ టైమర్ లు పనిచేయక పోవడంతో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయని సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ మోసిన్ డిసీకి వినతిపత్రం సమర్పించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంతి, ఏఎంసి నరసింహారెడ్డి, సుపెరిండెంట్ స్వామి, ఏఈ రవళి, ఎం హెచ్ ఓ రజిని తదితర అధికారులు పాల్గొన్నారు.



## డీఎస్సీ 2024లో నియామకబడిన అభ్యర్థులకు నేడు కౌన్సిలింగ్

**- విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి)**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నుండి డీఎస్సీ 2024 అపాయింట్మెంట్ పొందిన అభ్యర్థులు స్కూల్ అసిసెంట్స్, భాషా పండితులు, పిఈటి పోస్టులకు ఎంపిక కాబడిన అభ్యర్థులు ఉదయం 11 గంటలకు, అదేవిధంగా ఎస్.జి.టి పోస్టున కు ఎంపిక కాబడిన అభ్యర్థులు మధ్యాహ్నం 2:00 గంటలకు కౌన్సిలగ్ కు షామీర్పేట్ లోనే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని విద్యాశాఖ కార్యాలయం కు హాజరు కాగలరని విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులు రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటో లు, అపాయింట్ మెంట్ ఆర్డర్, హాల్ టికెట్ కాపిని తీసుకొని రావలెను. కేవలం అభ్యర్థులకు మాత్రమే కౌన్సిలింగ్ హాల్లోకి అనుమతించబడుతుందని కాన్సిలింగ్ హాలు లోనికి అనుమతించబడును అన్ని జిల్లా విద్యాశాఖదికారి తెలియజేశారు.

# పేకాట రాయుళ్లపై కేసు

**శంకర్పల్లి అక్టోబర్ 14(జనంసాక్షి ) :** పేకాటరాయుళ్లపై శంకర్పల్లి పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. శంకర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారంగా శంకర్పల్లి మండలంలోని ఆలంఖాన్ గూడ గ్రామంలోని రామకృష్ణారెడ్డి వ్యవసాయ పొలంలో సోమవారం సాయంత్రం 9 మంది పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సుందరయ్య పెట్రోలింగ్ సిబ్బంది రవీందర్, ధర్మారెడ్డిలు సంఘటనా స్థలానికి వెళ్లి 9 మందిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచిరూ. 37,230 నగదు 9 మొబైల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు సెట్ల ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 9 మంది నిందితుల్లో ఒకరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఏ మాణిక్ రెడ్డి( శంకర్పల్లి) షేక్ గౌస్( రావులపల్లి కలాన్ ), షేక్ మహబూబ్( శంకర్పల్లి) ఎండి ఆరిఫ్( శంకర్పల్లి ) జనార్ధన్ గౌడ్ ( పరవేద ) బి రామకృష్ణ( శంకర్పల్లి) హమీద్( శంకర్పల్లి) ఏ మల్లేశం ( శంకర్పల్లి) హమీద్( ఫతేపూర్)లను అదుపులోకి తీసుకోగా ఆలం ఖాన్ కూడా గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.